క్లుప్తంగా

చంద్రశేఖర్ ఆజాద్ అడుగుజాడల్లో నడవాలి



ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: దేశ స్వాతంత్య్ర కోసం పోరాడిన చంద్రశేఖర్ ఆజాద్ అడుగుజాడల్లో నడవాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని పీవైఎల్ కార్యాలయంలో ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన వీర యోధుడని కొనియాడారు. యువకులను స్వాతంత్రోద్యమంలోకి తీసుకురావడానికి ప్రేరణగా నిలిచారన్నారు. నేటి పాలకులు ప్రతి రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ దేశాన్ని విదేశీ పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో శివకుమార్, రమేశ్, రాజు, శంకర్, విజయ్, శ్రీను, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి



మాట్లాడుతున్న ఇంటెలిజెన్స్ డీఎస్పీ మధుసూదన్

సిరికొండ: విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ఇంటెలిజెన్స్ డీఎస్పీ సంగెం మధుసూదన్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమలో ఉన్న బలం, బలహీనతలను తెలుసుకొని వాటిని మెరుగుపర్చుకోవడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య, ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, గంగారామ్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన నాయకులు



ఢిల్లీకి వెళ్తున్న మాస్‌లైన్ నాయకులు

సిరికొండ: సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఢిల్లీకి గురువారం తరలివెళ్లారు. ఢిల్లీలో పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనడానికి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. సదస్సుకు తరలిన వారిలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వుప్పల ప్రభాకర్, పిట్ల రామకృష్ణ, దేవరాం, రమేశ్, గోదావరి, బాబన్న, సురేశ్, మల్లేశ్, గంగాధర్, నరేందర్, గంగామణి, అనీస్, కిషన్, అరవింద్, ప్రకాశ్, నర్సక్క, పద్మ, మానస తదితరులు ఉన్నారు.

నేడు రామాలయ వార్షికోత్సవం



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో ఉన్న రామాలయ వార్షికోత్సవాలను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఉత్సవాలకు ఆలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఆలయంలో యజ్ఞం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం



ముస్తాబైన ఆలయం

నిజామాబాద్ రూరల్: మండలంలోని అశోక్ ఫారం గ్రామంలో ఉన్న శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయ ఆరవ వార్షికోత్సవాన్ని నేటి నుంచి వచ్చే నెల 6 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో వారం రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం, కల్యాణం, పూర్ణహుతి, చక్రతీర్థం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

బారులు తీరిన ఓటర్లు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న టీచర్లు, పట్టభద్రులు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన పట్టభద్రులు, టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఎన్నికల తీరును నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ పర్యవేక్షించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నగరంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో పట్టభద్రులు 821 మందికి 683 మంది ఓటు వేయగా 83.19 శాతం నమోదు కాగా ఉపాధ్యాయులు 41 మందికి 40 మంది ఓటు వేశారు. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత ఆలస్యంగా వచ్చిన పట్టభద్రుడు చిటికెల నర్సారెడ్డిని సిబ్బంది లోనికి అనుమతించలేదు. డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై ఎండీషరీఫ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ధర్పల్లిలో పట్టభద్రులు 468 మందికి 407 మంది, ఉపాధ్యాయులు 31 మందికి 26 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 82 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మోపాల్‌లో 642 మందికి 528 మంది పట్టభద్రులు, 85 మందికి 78 మంది ఉపాధ్యాయులు ఓటు వేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. సిరికొండలో ఉపాధ్యాయులు 25 మందికి అందరూ ఓటు వేయగా పట్టభద్రులు 715 మందికి 556 ఓటు వేశారు. పోలింగ్ 77.76 శాతం నమోదైంది. ఎస్సైఎల్ రామ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. సిరికొండలో ఓటింగ్ సరళిని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పరిశీలించారు. జక్రాన్‌పల్లిలో ఉపాధ్యాయులు 65 మందికి 61 మంది, పట్టభద్రులు 839 మందికి 623 మంది ఓటు వేశారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లిలో ఉపాధ్యాయులు 15 మందికి 14 మంది, పట్టభ్రదులు 339 మందికి 282 మంది ఓటు వేశారు. రూరల్ మండలంలోని ముబారక్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. పట్టభద్రులు 936 మందికి 731 మంది, ఉపాధ్యాయులు 248 మందికి 238 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కాషయం జెండాను మెడలో వేసుకొని రాగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది.



నిర్మలహృదయ పాఠశాలలో ఓటువేయడానికి బారులు తీరిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు



జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ ఎదుట..



ముబారక్‌నగర్‌లో..



డిచ్‌పల్లిలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న పోలీసులు



ముబారక్‌నగర్‌లో ఓటువేయడానికి క్యూ కట్టిన పట్టభద్రులు



ఇందల్వాయిలో..



మోపాల్‌లో..



సిరికొండలో తొలిసారి ఓటు వేసిన పట్టభద్రులు



ధర్పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు



ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్‌లో బ్యాలెట్ పేపర్‌ను బాక్సులో వేస్తున్న ఉపాధ్యాయులు



ఓటువేసి చూపుతున్న సిరా గుర్తును చూపుతున్నఉపాధ్యాయులు



జక్రాన్‌పల్లిలో క్యూలో నిల్చున్న పట్టభద్రులు



సిరికొండలో మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్



డిచ్‌పల్లిలో ఓటు వేసి సిరాగుర్తును చూపుతున్న దంపతులు



ఎస్‌ఎస్‌ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్ దంపతులు



ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్‌లో గ్రాడ్యుయేట్ ఓటువేసిన తల్లి, కూతురు



పాలిటెక్నిక్ కళాశాలలో ఓటు వేసిన తల్లిదండ్రులు, కూతురు



నిర్మల హృదయ పాఠశాలలలో..



సీఎస్‌ఐలో ఓటువేసిన ఉపాధ్యాయురాలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ధర్మారం(బి) ఆలయంలో శివలింగానికి అన్నపూజ చేసిన భక్తులు



సిరికొండ మండలం లొంక ఆలయం వద్ద దర్శనానికి వచ్చిన భక్తులు

సాక్షి నెట్‌వర్క్: శంభో.. శివశంభో.. హరహర మహాదేవ అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి వరకు శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ వేడుకలు చేపట్టారు. గురువారం ఉదయం శివలింగానికి అన్నపూజ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సిరికొండ మండలం లొంకలో మహాశివుడి దర్శనానికి రెండో రోజు భక్తులు పోటెత్తారు. ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు చెందిన భక్తులు ఇరవై వేలకు పైగా ఆలయానికి తరలివచ్చారు. పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి శివుడిని దర్శించుకొని పూజలు చేశారు.



సిరికొండ: చీమన్‌పల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో..



డిచ్‌పల్లి బొమ్మలగుండు శివాలయంలో భక్తులకు భోజనం వడ్డిస్తున్న కమాండెంట్ సత్యనారాయణ



మల్లారం లింగేశ్వర గుట్టపై..



నీలకంఠేశ్వరాలయంలో..



శంభులింగేశ్వరాలయంలో..



మోపాల్ మండలం సిర్‌పూర్‌లో..

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,200	వెండి(కిలో)	1,00,500
22 క్యారెట్స్	82,325	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జిర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00.4.40.7.30. 10.20 - అగత్యా(తెలుగు)-1.40
స్క్రీన్-2	అగత్యా(తెలుగు)-11.00, 4.40 మజాకా(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	గార్డ్(తెలుగు)-10.50 రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30 శబ్దం(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-10.05 మజాకా(తెలుగు)-1.25 టర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.30, 7.40, 10.50
స్క్రీన్-2	సందీప్‌కిషన్ మజాకా -10.00,4.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.05 ఛావా(హిందీ)-7.20, 10.40
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40 ఛావా(హిందీ)-12.50 తండేల్(తెలుగు)-4.10, 10.20 మజాకా(తెలుగు)-7.15
స్క్రీన్-4	ఓయ్(తెలుగు)-10.05 జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30 ఛా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 మజాకా(తెలుగు)-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

ఫ్లెక్సీలు చించడం అమానుషం



మాట్లాడుతున్న ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు

ఆర్మూర్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా సిద్దుల గుట్టపై ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను కొందరు చించడం అమానుషమని ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సామాజిక సేవ చేసే ఈ ఫౌండేషన్‌లో అన్ని వర్గాల వారు ఉన్నారని అన్నారు. సిద్దులగుట్టపై ఏర్పాటు చేసిన మూడు ఫ్లెక్సీలను కొందరు చించడంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సభ్యులు రాజ్‌కుమార్, రాంప్రసాద్, కిట్టు, శ్రీకాంత్‌గౌడ్, రాంచందర్ పాల్గొన్నారు.

ప్రాణాలు తీసే జొన్న లాప

- పశువుల పాలిట విషంగా మారిన ఫైనం
- చికిత్స కోసం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు

ఆర్మూర్: ఎర్రజొన్న పంట కోతలతో వచ్చే లాపను తినడం పశువుల పాలిట శాపంగా మారుతోంది. వ్యవసాయంలో రైతులతో మమేకమై ఆర్థికంగా ఆసరాను కల్పించే పశువులు జొన్న లాపను తినడం వల్ల మృత్యువాత పడే ప్రమాదం ఉంది. దీంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జొన్న లాపను తినడం వల్ల పశువులకు కలిగే ప్రమాదం గురించి అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన పశువులకు చికిత్స చేయడానికి ర్యాపిడ్ రెస్పాన్స్ టీంను సైతం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లా కాకుండా ఆర్మూర్ ప్రాంతంలో రైతులు కొన్ని ప్రత్యేక పంటలు పండిస్తున్నారు. అదే సమయంలో పంటలతో పాటు పాడిని సైతం పెంపొందించుకుంటారు. అయితే పాడి రైతులు పశుగ్రాసం కోసం ప్రత్యేకంగా కొంత భూమిని వదిలేస్తుంటారు. కానీ ఇక్కడి భూమి చాలా విలువతో కూడుకున్నది కావడంతో పంటలు పండించిన తర్వాత వచ్చే పశుగ్రాసంపైనే పశు పోషకులు పూర్తిగా ఆధారపడుతుంటారు. అయితే ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎర్రజొన్న పంట కోతకు వచ్చింది. జొన్న పంటను కోసాక లాప వస్తుంది. ఈ జొన్న లాప పశువులకు అత్యంత ప్రమాదకరం. ఈ జొన్న లాపలో హైడ్రోజన్ సయనైడ్ అనే విష పదార్థం ఉంటుంది. కావున ఈ జొన్న లాపను తిన్న పశువులు రెండు నుంచి మూడు గంటల్లో మృత్యువాత పడతాయి. ఈ పరిస్థితి నుంచి కాపాడటం కోసం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పశువులు జొన్న లాప తినకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. ఒకవేళ అనుకోకుండా పశువులు తిన్న సమయంలో వెంటనే సమాచారం ఇస్తే చికిత్స చేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని సూచిస్తున్నారు.

జొన్న లాప మేపవద్దు

రైతులు పశువుల కు జొన్న లాప మే పవద్దు. అనుకోని పరిస్థితుల్లో జొన్న లాపను పశువులు తిన్నట్లు గుర్తిస్తే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించాలి.

– లక్కం ప్రభాకర్, పశువైద్యాధికారి, పెర్కిట్, ఆర్మూర్